# మెరుపు ధర్నా

- బల్దియాలో కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా
- రూ.1500 కోట్ల బకాయిలు చెల్లించాలంటూ ఆందోళన
- ఇద్దరు కాంట్రాక్టర్ల ఆత్మహత్యాయత్నం ఆందోళన ఉద్ధృతి
- స్పందించిన కమిషనర్ చర్చలకు ఆహ్వానం
- చర్చల తర్వాత వచ్చే జూన్ నాటికల్లా రూ. 400 కోట్లు హామీ




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
జీహెచ్ఎంసీ ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద కాంట్రాక్టర్లంతా బైఠాయించి రూ.1500కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించాలంటూ నిరసన ప్రదర్శన చేపట్టారు. 'వీ వాంట్ పేమెంట్స్' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఎవరినీ కష్టపెట్టడం మా ఉద్దేశం కాదు.. బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చి, చేసిన పనులకు బిల్లులు రాక ఆర్థిక సుడిగుండంలో చిక్కుకుని బతుకలేని పరిస్థితిలో ఉన్నాం' అంటూ కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇద్దరు కాంట్రాక్టర్లు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు ఆ ఇద్దరి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏడాది కాలంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బల్దియా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, సురేందర్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువులకు డబ్బులు లేక, వర్కర్లకు ఈపీఎఫ్, బ్యాంకులకు ఈఎంఐలు కట్టలేకపోతున్నామని, ఆర్థిక బాధలతో సడెన్ స్ట్రోక్‌లకు గురై ప్రాణాలు పోతున్న పరిస్థితులు వచ్చాయని వాపోయారు. తమ బకాయిలు చెల్లిస్తేనే పనులు జరుపుతామని, రానున్న రోజుల్లో నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కమిషనర్ హామీతో..బల్దియా కాంట్రాక్టర్ల ఆందోళనపై కమిషనర్ ఇలంబర్తి స్పందించి వారితో చర్చలు జరిపారు.

కాంట్రాక్టర్లు ఎదుర్కొన్న సమస్యలపై ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఏడాది కాలంగా బకాయిలు చెల్లించడం లేదని, రూ.1500 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ వచ్చే జూన్ నాటికల్లా రూ. 400కోట్ల మేర బకాయిలు చెల్లిస్తామని కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. దీంతో కాంట్రాక్టర్లు ఆందోళన విరమించారు.




నవభూమి హైదరాబాద్
10 జనవరి,2025 శుక్రవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in


## అంజయ్య నగర్
# పార్కు స్థలం కబ్జా

- దొంగ పట్టాలు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్
- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ఆర్డీఓకు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి వినతి పత్రం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 9:** దొంగ పట్టాలను సృష్టించి గచ్చిబౌలిలోని అంజయ్య నగర్ పార్కు స్థలాన్ని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆర్డీఓకు 'జనం కోసం' ఫిర్యాదు చేసింది. గురువారం రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డిని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందచేశారు.

శేరిలింగంపల్లి మండలంలోని గచ్చిబౌలి సర్వే నెంబర్లు 134,135,136 లోని ప్రభుత్వ లేఔట్ లో ఉన్న అంజయ్య నగర్ లో 1 ఎకరం 20 గుంటల స్థలాన్ని పార్కు కోసం కేటాయించాలని తెలిపారు. కొందరు దొంగ పట్టాలు సృష్టించి అడ్డదారిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేశారని పేర్కొన్నారు.

దొంగ పట్టాలు సృష్టించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుని దాదాపు 200 కోట్ల విలువైన పార్కు స్థలాన్ని కాపాడాలని ఆర్డీఓను జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు. బోగస్ పట్టా సర్టిఫికెట్లతో ఇంటి నెంబర్లు తీసుకుని, తప్పుడు రిజిస్ట్రేషన్లతో అడ్డదారిలో అనుమతులు పొంది పార్కు స్థలంలో అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. పార్కు స్థలం ఆక్రమణ పై వెంటనే విచారణ జరిపించి దొంగ పట్టాలు సృష్టించిన వారిపై, తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారిపై, అడ్డదారిలో అనుమతి పొంది భవనాలు నిర్మిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## భూభారతి చట్టానికి
# గవర్నర్ ఆమోదం




**హైదరాబాద్, జనవరి 9:** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టానికి ఆమోద ముద్ర పడింది. భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఆర్వోఆర్ – 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది.

# షాపూర్ నగర్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

### ఇద్దరు కార్మికులకు గాయాలు

**కుత్బుల్లాపూర్ - జనవరి 9:(నవభూమి ప్రతినిధి)** రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా. మరమ్మత్తులు చేస్తుండగా గాజుల రామారం లో విద్యుదాఘాతం.అకస్మాత్తుగా కరెంట్ రావడంతో.పోల్ పైన వైర్లు లాగే ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు.తప్పిన పెను ప్రమాదం.చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలింపు .స్థానిక ఏఈ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికుల ఆగ్రహం.కనీస ప్రమాణాలు తీసుకోకుండా పనులు చెపిస్తున్నారని స్థానికులు ఆరోపించారు

# హైదరాబాద్ వేదికగా గ్లోరియస్ మిస్, మిసెస్, రాయల్ మిస్టర్ ఇండియా పోటీలు

**హైదరాబాద్, జనవరి 9, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ వేదికగా గ్లోరియస్ మిస్, మిసెస్, రాయల్ మిస్టర్ ఇండియా పోటీలు ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ మాజీ జాతీయ అధ్యక్షుడు అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జె సి ఐ.షిమెరింగ్ స్టార్ లైట్ క్రియేషన్స్ ప్రతినిధులు స్నేహల్, క్రాంతి కుమార్ పాల్యాయి, సబీనా, నిరూప పటేల్ లతో కలిసి పోటీలకు సంబందించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె సి ఐ.షిమెరింగ్ స్టార్ లైట్ క్రియేషన్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో ఈ పోటీలు ప్రతిష్ఠాత్మకంగా పార్క్ హోటల్ లో నిర్వహిస్తున్నట్లు, ఇప్పటికే ఈ పోటీలకు సంబందించిన ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని, ఈ పోటీల ద్వారా సమీకరించే నిధులను సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మాజీ మంత్రి కెటీఆర్ స్వరాష్ట్రంలో నిబద్ధతతో పని చేశారు

### మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్‌పల్లి, జనవరి 09, (నవభూమి ప్రతినిధి) :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ స్వరాష్ట్రంలో నిబద్ధతతో పని చేశారని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెటీఆర్ పైన కక్షపూరితంగా అక్రమ కేసు పెట్టి న సందర్భంగా గురువారం కేటీఆర్ నంది నగర్ నివాసం నుండి ఏసీబీ ఆఫీస్ కి బయలుదేరే సమయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడాదని తెలిపారు. తెలంగాణ కీర్తి పతాకను విశ్వవీధుల్లో రెపరెప లాడించావని తెలిపారు. ప్రతి పక్షంలోనూ ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాడుతున్నాడని, దీంతో ప్రశ్నలను ఎదుర్కోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ఎజెండాగా కేసులు పెట్టడని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడే ముచ్చటే లేదన్నారు. బిఆర్ఎస్ సైనికులు అందరము కేటీఆర్ కి మద్దతుగా ఉంటామని అన్నారు.

# కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం

### కార్పొరేషన్ ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుంది, పల్లపోతు సాయి

**కొత్తగూడెం జనవరి 9 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిందేనని, కార్పొరేషన్ ఏర్పాటుతో అభివృద్ధిలో తడబడుతున్న కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు సాయి అన్నారు. పట్టణంలోని పెద్దబజారులో మర్చంట్ అసోసియేషన్, ఏఐటీయూసీ అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూనంనేని సాంబశివరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు.

# అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్

■ బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ



**కూకట్ పల్లి, జనవరి 09, (నవభూమి ప్రతినిధి) :** అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ డివిజన్ బిజెపి క్రియాశీల సభ్యుల ద్వారా అభిప్రాయ సేకరణ చేసి మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా నియమించామని తెలిపారు. అనంతరం ఎత్తరి రమేష్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అల్విన్ కాలనీ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రవీందర్ రావు, మాధవరం కాంతారావు, డాక్టర్ కొరదాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సెక్రెటరీ స్రవంతి, విజిత్, దుర్గ ప్రసాద్, కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, కమలాకర్ రెడ్డి లకు, రాజు, రఘు, తిరునగరి శ్రీనివాస్ ,మద్దతునిచ్చిన క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ గా ఉండి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అధ్యక్షునిగా అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ

■ యుజిసి మార్గదర్శకాల పత్రాలను దగ్ధం

■ యుజిసి మార్గదర్శకాలు ఫెడరలిజానికి ముప్పు

■ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం: ఎస్ఎఫ్ఐ







**కుత్బుల్లాపూర్ - జనవరి 9:(నవభూమి ప్రతినిధి)** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో ఉపాధ్యాయులు అకడమిక్ సిబ్బంది నియామకం మరియు ప్రమోషన్ కోసం కనీస అర్హతలు మరియు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ మొదటి గేటు దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ. ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరన్ను కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు మరియు ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని, విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుంది మరియు విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుంది. ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకుల నాణ్యతను భారీగా తగ్గించడం మరియు రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి 100% వెయిటేజీని ఇస్తుంది మరియు అకడమిక్ అర్హత, పరిశోధన ప్రచురణలు బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదు. ఇది అత్యాధునిక పరిశోధన నుండి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ధాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుంది అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసన్నల్లో సాగే కమిషన్లు సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యురాలు పవిత్ర, తెలుగు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు రాము,రఘు, శ్రీను,నవీన్,శ్రీలత, శ్రీకాంత్,జ్యోతి, కృష్ణ,రాఘవ, రాజు, పాల్గొన్నారు.

# తండావాసులు భూములను విక్రంరెడ్డి ఆక్రమించారు

### మాజీ సర్పంచు మహిపాల్ రెడ్డి ఆరోపణ




**హైదరాబాద్ , జనవరి 9, నవభూమి ప్రతినిధి-** రంగారెడ్డి జిల్లా రామ చంద్రపురం మండలం వెలి ముల గ్రామం గిరిజన గిరిజన తండావాసులు భూములను విక్రం రెడ్డి తమ భూమిని అక్రమంగా ఆక్రమించారని ఆ గ్రామానికి మూడుసార్లు సర్పంచ్‌గా పనిచేసిన మహిపాల్ రెడ్డి ఆరోపించారు. గత 75డెబ్బై సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుని జీవనోపాధిని పొందుతున్నటువంటి భూమిని అక్రమంగా సర్వే నెంబర్లు సృష్టించి ధరణిలోకి ఎక్కించుకొని వారిపై చర్యలు తీసుకొని గిరిజనులుకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు 120 ఎకరాలు అక్రమంగా ఆక్రమించుకొని గిరిజనులు ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు 80 సంవత్సరాలుగా భూమిపై లంబాడి గిరిజనులకు తగిన న్యాయం జరగలేదని ఆయన తెలిపారు నష్ట నివారణ చర్యలు చేపట్టి ఇప్పటికి గిరిజనులకు చెందవలసిన భూమి చట్ట విరుద్ధంగా హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా కొమ్ము రెడ్డి విక్రమ్ రెడ్డి నిత్యానంద రెడ్డి జూపల్లి కుటుంబాలకు పాసుబుక్కులు ఇచ్చారని ఆయన ఆరోపించారు మిగిలిన భూమి వాస్తవులైన పద్దదారుల గిరిజనులకు స్థానికులకు ప్రజాప్రతిని వారికి కేటాయించి భూమిని అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు

## విద్యుత్ ఉప కేంద్రం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం

**హైదరాబాద్ , జనవరి 9, నవభూమి ప్రతినిధి-** వనపర్తి జిల్లా రేవల్లి మండలం తలుపునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ విద్యుత్ ఉప కేంద్రాన్ని రూ. 2.06 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామం, తలుపునూరు తండా, రేవల్లి, కేశంపేట, తుడుకుర్తి గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## దుండిగల్‌లో సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన అన్ని పార్టీల నాయకులు

**కుత్బుల్లాపూర్ - జనవరి 9:** (నవభూమి ప్రతినిధి )దుండిగల్ లో నూతనంగా సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు డిసిఓ కి వినతి పత్రం అందజేశారు. ధీనికి వారు సానుకూలంగా స్పందించారు. ఇందులో దుండీగల్ గ్రామ ముఖ్య నాయకులు చినంగి వెంకటేశం ముధిరాజ్, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్, డి. ఆనంద్, రవీందర్ యాదవ్, నల్టూరి కృష్ణ, మోరా అశోక్ ముధిరాజ్, బండారి మహేష్, ఆకుల ప్రేమ్ పటేల్, ఇ. శ్రీనివాస్ గౌడ్, పాండు గౌడ్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



# రూ.3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం

- కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు
- ఏపీసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 9:** రూ.3కోట్ల అంచనా వ్యాయంతో వివిధ డివిజన్ల పరిధిలో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్లతో కలిసి గురువారం శంకుస్థాపనలు చేశారు.

మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్, హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ, కృషి నగర్ లలో రూ.1.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్, సురక్ష ఎంక్లేవ్, శుభోదయ కాలనీ, వేముకుంటలలో రూ.95 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్, సాయి నగర్ లలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్, వి.గంగాధర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో రూ.43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు సంబంధించిన సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, జి.జనార్దన్ రెడ్డి, మర్రాపు గంగాధర్ రావు, గణేష్ ముదిరాజ్, చాంద్ పాషా, ఎంవి ప్రసాద్, అక్బర్ ఖాన్, మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









# కాకతీయ కో- ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- సిటిజన్ కాలనీలో రంగవల్లులు పాల్గొన్న మహిళలకు బహుమతులు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , జనవరి 9 :** అల్వాల్ పట్టణ పరిధి సిటిజన్ కాలనీలో గురువారం కాకతీయ బ్యాంకు అల్వాల్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగవల్లి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం కాలనీ కమ్యూనిటీ హాలులో సమావేశం జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నర్సింహారెడ్డి, సీఈవో ఆర్ సంజీవరెడ్డిలు, ఏజీఎం శ్రీ రాజగోపాల్ రెడ్డిలు హాజరయ్యారు. కాలనీ కమ్యూనిటీ హాల్ సమీపంలో స్థానిక కాలని మహిళలు వేసిన ముగ్గులను జడ్జిలుగా కాకతీయ కోఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది హిమబిందు, ఉష, సబితా, సౌజన్యలు వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులకు అర్హులైన ముగ్గులు వేసిన మహిళలను ఎంపిక చేశారు. వారికి ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులను బ్యాంకు సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని, స్థానిక మహిళలకు అందుబాటులో తమ బ్యాంకు ఉంటుందని తమ బ్యాంకులో సేవింగ్ ఖాతాలు తెరిచి స్థానిక మహిళలు డబ్బులు దాచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, సిటిజన్ కాలనీ ప్రెసిడెంట్ బి రాము, జాయింట్ సెక్రటరీ సెల్వరాజ్, ట్రెజరర్ లక్ష్మయ్య, ఈసీ మెంబర్లు రవీందర్ రావు, విజయలక్ష్మి, స్థానిక కాలనీ మహిళలు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలి

**గార్ల, నవభూమి, జనవరి 9:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి పేదలు,రైతులను ఆదుకోవాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతిలు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ఇంటింటి సర్వేలో సర్వే బృందం దృష్టికి వచ్చిన పలు సమస్యలపై గార్లలో ప్రదర్శన, తహశీల్దారు,ఎంపిడివో కార్యాలయాల ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల ఏటిపై హైలెవల్ వంతెన నిర్మించాలని, ఏలాంటి షరతులు లేకుండా భూమి లేని పేదలకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించాలని,

ముత్తితండా,డాక్యాతండా మధ్య అసంపూర్తిగా ఉన్న తారు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.


## ఆలయం కమిటీ ప్రమాణ స్వీకరణ మహెూత్సవంలో

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ – జనవరి 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి డైరెక్టర్ గా శ్రీనివాస్ చారీ, రవీందర్, రాజు, వేణు గౌడ్ నియమితులైన సందర్భంగా శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మ రెడ్డి, క్రిష్ణ గౌడ్, రషీద్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు

## హరిహర కళాభవన్‌లో సెయింట్ గాబ్రియల్స్ ఎడ్యుకేషనల్ హైస్కూల్ 35వ సంవత్సర వార్షిక దినోత్సవం




**ఖైరతాబాద్ జనవరి 09 నవభూమి ప్రతినిధి–** సెయింట్ గాబ్రియల్స్ ఎడ్యుకేషనల్ హై స్కూల్ 35వ సంవత్సర వార్షిక దినోత్సవం. హరిహర కళాభవన్ ఘనంగా జరిగాయి సెయింట్ గాబ్రియల్స్ ఎడ్యుకేషనల్ హై స్కూల్శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ, ఎస్ బి హెచ్ వెనుక, ఉప్పల్, హైదరాబాద్ బ్రాంచి వారు ఘనంగా జరిపారు నిర్వహణ. సిబ్బంది మరియు విద్యార్థులు మా గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి వారికి ఈ సందర్భంగా వారికి అవార్డ్స్ ప్రదానం చేశారు.ఎ రిథమ్ ఆఫ్ రేడియన్స్. ముఖ్య అతిధులుశ్రీమతి విజయ కుమారిజిల్లా విద్యా అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.లయన్ డాక్టర్ గోపాల్ రెడ్డికాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్గౌరవ అతిథులు శ్రీ ఆర్. రామ రావుమండల విద్యాధికారి, ఉప్పల్ మండలం. శివరాత్రి యాదగిరి టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడుప్రత్యేక అతిథులుశ్రీ జె.నాగరాజుమేడ్చల్ జిల్లా. అధ్యక్షుడు టి ఆర్ ఎస్ ఎమ్ డి . షేక్ మదర్ టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి. ధన్ సాగర్మండల అధ్యక్షుడు, ఉప్పల్ఆర్.ఎస్. రమేష్ బి కామ్, ఎం ఎ,, బీ ఎడ్ ఛైర్మన్, డా. సతీష్ పి ఆర్ ఎస్ , బి కామ్, ఎం ఎ, బీ ఎడ్, ఎల్ ఎల్ బి, ఎం బి ఎ, , పి హెచ్ డి, డి లిట్, ఫెయిమ్ యు ఎస్ ఎ కరస్పాండెంట్



# ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వసతి గృహా సదుపాయాన్ని కల్పించాలి

- స్టూడెంట్ ప్రొటక్షన్ ఫోర్స్, జేఎన్టీయూ ప్రొటక్షన్ ఫోర్స్
- విశ్వవిద్యాలయ పాలనా భవనం ముందు విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా
- సాంకేతిక విశ్వవిద్యాలయం సమస్యలకు నిలయంగా మారింది
- శ్రీ కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ, శ్రీ కార్తికేయ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను వెంటనే మార్చాలి
- సమస్యలు పరిష్కరించని యెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం

**కూకట్‌పల్లి, జనవరి 09, (నవభూమి ప్రతినిధి) :** ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వసతి గృహా సదుపాయాన్ని కల్పించాలని స్టూడెంట్ ప్రోటక్షన్ ఫోర్స్, జేఎన్టీయూ ప్రొటక్షన్ ఫోర్స్ నాయకులు డిమాండ్ చేశారు. వసతి గృహాలలో సమస్యలను పరిష్కరించాలని గురువారం జేఎన్టీయూ హెచ్ విశ్వవిద్యాలయ పాలనా భవనం ముందు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సంధర్భంగా విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకులు రాహూల్ నాయక్, శివకృష్ణ లు మాట్లాడుతూ సాంకేతిక విశ్వవిద్యాలయం సమస్యలకు నిలయంగా మారిందని విమర్శించారు. విశ్వ విద్యాలయంలోని, వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్ఎస్ క్యూ 1 ని బాలుర వసతి గృహంగా కన్వర్ట్ చేయాలన్నారు. పీహెచ్డిలు పూర్తి చేసి, గెస్ట్ లెక్చరర్లు గా పనిచేస్తున్న వారికి, కోంత మంది అనధికార వ్యక్తులకు అడ్డాగా మారిన ఆర్ఎస్ క్యూ1 రీసెర్చ్ స్కాలర్స్ క్వార్టర్స్ ని బాలుర వసతి గృహంగా మార్చాలని డిమాండ్ చేశారు. వందలాది మంది విద్యార్థులు ర్యాంకులు పొంది సైతం చదువుకుందామని విశ్వ విద్యాలయానికి వస్తే.. వసతి గృహాల్లో అడ్మిషన్ రాక బయట ప్రైవేటు వసతి గృహాలలో ఉంటూ వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టలేక ఆర్థిక పరమైన సమస్యలతో చదువుకు దూరమయ్యే పరిస్థితి తలఎత్తిందన్నారు. 32 (1 బీహెచ్కెలతో) కూడిన ఆర్ఎస్ క్యూ 1 –రీసెర్చ్ స్కాలర్స్ కార్టర్స్ లో అర్హత కలిగిన వారు కేవలం ఒకరిద్దరు మాత్రమే ఉన్నారని, వారిని ఒక బి 5 కార్టర్స్ కు తరలించి, ఆర్ఎస్ క్యూ1 ని బాలుర వసతి గృహంగా కన్వర్ట్ చేయడంతో సుమారు 250 నుండి 300 మంది విద్యార్థులకు వసతి గృహా సదుపాయం కల్పించ వచ్చని వివరించారు. వసతి గృహాలలో నివసించే పరిస్థితి లేదని, పైన ఫ్లోర్ లో మూత్ర విసర్జన చేస్తే క్రింది ఫ్లోర్ కి లీకేజీ అవుతున్న దుర్భర పరిస్థితి వసతి గృహాలలో ఉందన్నారు. వసతి గృహాల వెనుక, స్పందన బ్లాక్, క్యాంటీన్ పరిసరాలలో డ్రైనేజీ లీకేజీల కారణంగా, వసతి గృహాల్లో, డిపార్ట్మెంట్లలో ఆ దుర్వాసనకు, దోమల బెడదకు రాత్రి నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష రూపాయలుగా ఉన్న బి.టెక్ ఐడిపి కోర్సు ఫీజులను 50 వేలకు తగ్గించాలన్నారు. ఆ 50వేలని సైతం ప్రభుత్వమే విడుదల చేయాలని కోరారు. దోమల మందు విషయంలోను, విశ్వ విద్యాలయ ప్రాంగాణాన్ని శుభ్రంగా ఉంచటంలో నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్న హౌజ్ కీపింగ్ ఏజెన్సీని తక్షణమే మార్చివేయాలన్నారు. అనధికార వ్యక్తులకు కోమ్ము కాస్తున్న శ్రీకార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీని, శ్రీ కార్తికేయ ఔటీ సోర్సింగ్ ఏజెన్సీలను వెంటనే మార్చి, టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్యను జీహెచ్ఎంసీ అధికారులు పూర్తి చేసి వరకు, డ్రైనేజీ లీకేజి అవుతున్న స్థలాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని, వసతి గృహాలలో కనీస శుభ్రమైన మంచి నీరును తాగే అవకాశం కల్పించాలని, వాటర్ ప్యూరిఫీయర్ లను ఎప్పటికీ అప్పుడు శుభ్రం చేయాలని వర్సిటీ యాజమాన్యాన్ని కోరారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసారు. సమస్యలు పరిష్కరించనీ యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున్న ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రోహిత్ కుమార్, అరవింద్ కుమార్, సిద్ధార్థ్, బ్రహ్మం గౌడ్, సాయికుమార్ రాథోడ్, విశ్వ తేజ, కిరణ్, శ్రీనివాస్, సాగర్, ధనుంజయ్, అంజి, చైతన్య ఆనంద్, హేమంత్, విద్యార్థి నాయకురాలు ప్రసన్న, వర్ష, సుష్మిత్ర, వేద, గాయత్రి, షర్మిల , జవ్వాజి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సెంట్ మెరిస్ బేతని కాన్వెంట్ విద్యాలయ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం

- విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి
- ఉపాధ్యాయ వృత్తి అంటే నాకు ఎంతో అపారమైన గౌరవమన్న మాజీ భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం సేవలు శ్లాఘనీయం
- మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్




**నాగారం,జనవరి9,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెంట్ మెరిస్ బేతని కాన్వెంట్ విద్యాలయ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో కొన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తే .. అందుకే ఉపాధ్యాయ వృత్తి అంటే నాకు ఎంతో అపారమైన గౌరవమని మాజీ భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పేవారని, విద్య అనేది శాంతి, న్యాయం, స్వేచ్ఛ అందరికి సమానత్వం తో కూడిన ప్రపంచాన్ని సాధించే సాధనం. అలాంటి విద్య ను అందించే గురువు లందరూ పూజ్యనీయులన్నారు. చదువు లేకుండా మంచి జీవితం సాధ్యం కాదు. విద్యార్థి కూర్చొని ఉండే తరగతి గది అంటే నాలుగు గోడలు కాదు నాలుగు దిక్కులు. ప్రపంచాన్ని మార్చాలంటే శక్తి వంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని నెల్సన్ మండేలా తెలిపారు. విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాన్ని సాధించే క్రమంలో, తాత్కాలిక ఆనందాలను త్యాగం చేయాలి. విద్య అనేది నీడ లాంటిది, దాన్ని మననుంచి ఎవ్వరు వేరు చేయలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ టిఆర్ఎస్ మున్సిపల్ ప్రెసిడెంట్ తెల్ల శ్రీధర్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ హరిబాబు, ముప్పు శ్రీనివాసరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కన్నెగంటి సతీష్ బాబును సన్మానించిన పారిశ్రామికవేత్తలు



**చర్లపల్లి,జనవరి9,(నవభూమి న్యూస్):** అత్యాధునిక చర్లపల్లి శాటిలైట్ రైల్వే టెర్మినల్లో వంతెనలు, ప్లాట్ఫాంల నిర్మాణంలో కీలక భూమిక వహించిన పారిశ్రామికవేత్త కన్నెగంటి సతీష్ బాబు కృషి చర్లపల్లి పారిశ్రామికవాడకు వన్నెను తెచ్చాయని చర్లపల్లి ఫేస్ 3 పారిశ్రామికవాడ అధ్యక్షులు మియాపురం రమేష్ , ఉపాధ్యక్షులు మండా సురేష్ కుమార్ లు పేర్కొన్నారు. గురువారం చర్లపల్లి ఫేస్ 3 పారిశ్రామివాడ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో సతీష్ ఇంజినీరింగ్ ఎంటర్ప్రైజెస్ అధినేత కన్నెగంటి సతీష్ బాబు ను పారిశ్రామికవేత్తలు ఘణంగా సన్మానించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్లో పాదచారుల వంతెనలు, ప్లాట్ఫాంలు, ఇంటర్ మీడియట్ ఓవర్ హాలింగ్ లను నిర్మాణం చేసిన సతీష్బాబు కృషిని వారు అభినందించారు. భవిశ్యత్తులో మరిన్ని ప్రాజెక్టులను పట్టాలని వారు ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు శేషిరెడ్డి, బాబర్ ఆలి సునీల్ జింతుర్కర్, వెంకట్రామిరెడ్డి, కిరణ్, శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్పల్లి, జనవరి 09, (నవభూమి ప్రతినిధి) :** వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లీ వివేకానంద నగర్ కాలనీలో నిఖిల్ రావు స్థాపించిన ఫ్రాంకీ ఫిల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. స్వయం ఉపాధి లక్ష్యంగా స్థాపించిన ఫాస్ట్ ఫుడ్ యాజమాన్యాన్ని అభినందించారు. వ్యాపారం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ని నిఖిల్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్ రావు, దినేష్, ప్రశాంత రావు, శంకర్ రెడ్డి, సంతోష్, శేఖర్, విశాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టియుహెచ్లో ఘనంగా జరిగిన ఒక్కరోజు వర్క్ షాప్

- అండర్గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాలు, కోర్సు నిర్మాణ రూపకల్పనపై వర్క్ షాప్ నిర్వహణ
- రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల విభాగాధిపతులు వేయి మంది హాజరు





**కూకట్పల్లి, జనవరి 8, నవభూమి ప్రతినిధి:** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టీయూ) హైదరాబాద్, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా అండర్గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాల కోర్సు నిర్మాణ రూపకల్పన పై ఒక్క రోజు వర్క్షాప్ ను బుధవారం జె ఎన్ టి యు హెచ్ వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ యన్ వి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు సుమారు 1000 మంది వరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబలైజేషన్ ప్రపంచవ్యాప్తంగా విద్యా వ్యవస్థలను ప్రభావితం చేస్తోందని అన్నారు. సమాచార వినిమయంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ పరిణామాలలో భారత విద్యా వ్యవస్థ లిబరల్ ఆర్థిక విధానాలు ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రభావంతో ప్రధానమైన మార్పులను ఎదుర్కొంటోందని తెలిపారు. విద్య ఖర్చులు తగ్గించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి, ఐ ఐ టి మద్రాస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యం చేయాలన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరచడం అనివార్యమని చెప్పారు. విద్యా వ్యవస్థను మెరుగు పరచడం ద్వారానే, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారగలదని స్పష్టం చేశారు. అనంతరం అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) డైరెక్టర్ డా. అమిత్ దత్ ఈ కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా తన ముఖ్య ప్రసంగాన్ని అందించారు. ఈ ప్రసంగంలో ఆయన సాంకేతిక విద్యలో ఆవిష్కరణలు, పరిశోధన, మరియు అంతరశాఖ దృక్పథాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, మరియు జట్టుగా పనిచేయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా సమాజ సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక విద్య అభివృద్ధి కోసం నిర్మాణాత్మక చర్చలకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. జేఎన్టీయూ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..ఈ ప్రోగ్రామ్ వల్ల ప్రామాణిక విద్యా ప్రమాణాలతో ఉత్తమమైన విద్యార్థులను తయారు చేయడంలో సహాయ పడుతుందని స్పష్టం చేశారు. వర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ కే. విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కరికులం ఫ్రేమ్ వర్క్ను మూడు స్థాయిలుగా ప్రాథమిక, మధ్య, అభివృద్ధి స్థాయిలుగా విభజించాలని కోరారు. పరిశ్రమ అవసరాలు, ఇంటర్న్షిప్లు, హాకథాన్లు, ప్రాక్టికల్ శిక్షణ, ఏం ఓ ఓ సి వంటి ఆన్లైన్ ప్లాట్ఫారమ్ల వినియోగంపైదృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అనంతరం గెస్ట్ ఆఫ్ హానర్ గా ప్రొఫెసర్ ప్రతాప్ హరిదాస్, ఇతర గెస్ట్ ఆఫ్ హానర్ ప్రొఫెసర్ ఆండ్రూ థంగరాజ్, చైర్, సెంటర్ ఆఫ్ అవుట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్, ఐ ఐ టి మద్రాస్, డాక్టర్ శాండీస్ చింతల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఐటి, ఐ టి, ఈ ఎస్ స్కిల్స్ కౌన్సిల్ మరియు నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్, కర్నల్ సాయి శంకర్, పీవీఎస్ఎమ్, నేషనల్ క్వాంటమ్ మిషన్ టెక్నికల్ మేనేజర్, ప్రొఫెసర్ ఆండ్రూ థంగరాజ్, డా. జేపీ టేగర్, లు ఈ వర్క్ షాప్ లో పలు సూచనలను అందిస్తూ ప్రసంగించారు. అండం ్గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాముల పాఠ్యాంశాలను పరిశ్రమ అవసరాల కు అనుగుణం గా అభివృద్ధి చేయడం, ప్రాచీన పద్ధతులను పునర్విమర్శించి, ఆధునిక శాస్త్ర సాంకేతికత, పరిశోధన ఇన్నోవేషన్ను సమీకరించాల్సిన అవసరం ఉందని వర్క్ షాప్ లో పలువురు పేర్కొన్నారు. ఈ వర్క్షాప్ ద్వారా విద్యార్థుల ఉపాధి సామర్థ్యాలు పెరగడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణం గా సాంకేతిక పరిజ్ఞానం పొందడం, భారతదేశాన్ని ఇంజినీరింగ్ విద్యలో ప్రపంచస్థాయి స్థాయికి తీసుకువెళ్ళడమనే లక్ష్యాలు గా ఈ సమావేశంలో ప్రతిపాదించబడ్డాయి





# మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్పల్లి, జనవరి 09, (నవభూమి ప్రతినిధి) :** మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడుతాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు లు అన్నారు. కెపిహెచ్బి నాలుగవ ఫేస్ సిద్ధి వినాయక ఆలయం వద్ద గురువారం టీం ఎస్విఆర్ సభ్యులు వరలక్ష్మీ, సులోచన వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. పోటీలో పాల్గొన్న వారి ముగ్గులను వీక్షించి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలనీ ప్రజలను భాగస్వామ్యం చేసి ఇలాంటి సంబరాలను నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలన్నారు. యువత చైనా మాంజలను నిషేధించి జాగ్రత్త వహించి పతంగులను ఎగురవేయ్యాలి అని వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. అనంతరం వారికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో రానున్న రోజుల్లో రాజ్యాధికారం బీసీలదేనని

**హైదరాబాద్, జనవరి 9, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో రానున్న రోజుల్లో రాజ్యాధికారం బీసీలదేనని వెనుకబడిన కులాల సమైక్య బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగ నమూని చెన్నా రాములు ముదిరాజ్ అన్నారు బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలు 60 శాతం మంది ఉన్నారని రాజ్యాధికారం తీసి రైకంగా ఉంటే బీసీలదే రాజ్యాధికారమని ఆయన చెప్పారు నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అన్ని విధాలుగా వివక్ష గురవుతున్నారని రెండు పౌలుగా దీనంగా జీవిస్తున్నారని నువ్వు లేని చదువు లేని ఉద్యోగ ఉపాధి లేని కులవృతులు ఉన్నాయని కొలత ధ్వంసం అయిపోయాయని ఆయన విమర్శించారు బీసీలకు రాజ్యాధికారం రావాలని ఆయన కోరారు ఇక రానున్న రోజుల్లో బీసీలు 60 శాతం ఉన్నందున బీసీలు ఓట్లు బీసీలకే వేస్తే రాజ్యాధికారం ఫుల్ అవుతుందని ఆయన అన్నారు ఈ డబ్ల్యూ ఎస్ ఉడుత మల్లేశం మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారంలోకి వస్తామని ఆయన అన్నారు బీసీలకు నిరుద్యోగులకు నోట్ల మట్టి కొట్టి రాజ్యాధికారంగా అగ్రకుల వాళ్ళు ఉద్యోగులుగా అక్రమంగా దొడుదారిన పొందుతున్నారని ఆయన విమర్శించారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కరీంనగర్ అభ్యర్థి శ్రీశైలం ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలత ఐక్యంగా ఉండి ఎమ్మెల్సీగా తనను గెలిపించాలని కోరారు రానున్న రోజుల్లో బీసీల అధికారం రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు ఈ సమావేశంలో మహిళ నేత రజిని మమత తదితరులు పాల్గొని ప్రసంగించారు

# పార్కు అభివృద్ధి కోసం రూ.10 వేలు ఆర్థిక సహాయం

## నాగారం మున్సిపల్ బిజెపి పార్టీ కార్యదర్శి జూపల్లి నరేష్



**నాగారం,జనవరి9,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డులోని పార్కు అభివృద్ధి కోసం నాగారం బిజెపి సీనియర్ నాయకులు నాగారం మున్సిపల్ బిజెపి పార్టీ కార్యదర్శి జూపల్లి నరేష్ తన బాధ్యతగా రూ. 10,000/- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం జూపల్లి నరేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పరిసరాలు పచ్చదనంగా ఉండాలంటే నిరంతరం పార్కును అభివృద్ధి చెసుకుంటూ, మన పిల్లలకు సౌలభ్యంగా ఉండే వి తీర్చిదిద్దుకోవాలని కోరుచూ, కాలనీవాసులందరూ సద్వినియోగపర్చుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, బి. సురేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, జనవరి 09, నవభూమి ప్రతినిధి:** ఆటో యూనియన్ నాయకుడు మహముద్దీన్ అలియాస్ చోటు గురువారం నిర్వహించిన నూతన గృహ ప్రవేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైఖేల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, మైనారిటీ సీనియర్ నాయకుడు మగ్దూం మహమ్మద్ అక్బర్, నజీర్,తదితరులు పాల్గొన్నారు.



# టీవీ లోగో ఆవిష్కరణ





**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి ,జనవరి, 9:** ప్రతిక్షణం.. ప్రజల కోసం... అనే నినాదంతో ప్రజల ముందుకు తెలంగాణ రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 150 డివిజన్ల ప్రజా సమస్యల పై శంఖారావం లోగో ఆవిష్కరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ఆవిష్కరణ ఇట్టి కార్యక్రమం సందర్భంగా యాజమాన్య ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి కార్యక్రమంలో ప్రతినిధులు వెంగళ భాస్కర్, తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి, గుండు దయానంద్, పట్లోల సురేందర్ రెడ్డి, జగన్ యాదవ్, కొండ స్వామి, కొండకింది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మల్లూరి అనిల్ కుమార్, ఆర్.కే భూపాల్, శివ్ కుమార్ నేత, నర్సింహా చారీ, నాగ్రజిన్, శ్రీధర్ పా ల్గొన్నారు

# రాంకీ ప్రభుత్వ భూమి కబ్జాపై కలేక్టర్ కు ఫిర్యాద్ చేస్తా: కౌన్సిల్ శంకర్ చౌహాన్





**కుత్బుల్లాపూర్- జనవరి 9:(నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వం భూమి లో అధికారికంగా ఖబ్జా అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా డబ్బ పెట్టి ఖబ్జా ఎవరైనా అడిగితే రాంకీ భూమి అంటున్నారు. రాంకీ కంపెనీ ఒక అక్రమ కంపెనీ ప్రభుత్వం నుండి లీజు ప్రతి పోందిన 200 ఎకరాలు పొంది ఏకంగా మరో 150ఎకరాలు ఖబ్జా చేసింది ఇప్పుడు రాంకీ కంపెనీ భూమి అని ఏకంగా కొందరు ఖబ్జా చేస్తున్నారు ఎమ్మార్వో చర్యలు తీసుకోని యెడల భారీ ఎత్తున్న ధర్నా చేసి కలెక్టర్ గారికి పిర్యాదు చేస్తాను

# కేటీపీఎస్ 5,6 దశలకు చెందిన కెఎస్పి క్యాంపు కాలనీలో అగ్ని మాపక మాక్ డ్రిల్

**పాల్వంచ జనవరి 9 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ 5, 6 దశలకు చెందిన కెఎస్పి క్యాంపు కాలనీలో చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. కేటీపీస్ 5,6 దశల డిఈ సేఫ్టీ సమ్మయ్య పర్యవేక్షణలో నిర్వహించిన "ఫైర్ డ్రిల్" ను ఫైర్ ఆఫీసర్ యెడ్ల. శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారి టీం లీడింగ్ ఫైర్ మెన్ లు, ఫైర్ టెండర్ డ్రైవర్లు, ఫైర్ మెన్ లు అగ్ని ప్రమాదాలు, నివారణ పరికరాల పనితీరు, ప్రమాదం జరిగినప్పుడు స్పందించే తీరును కాలనీ మహిలళకు అవగాహన కల్పించారు. రాబోవు వేసవి కాలంలో అధిక టెంపరేచర్ ల కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ కావున ముఖ్యంగా గృహిణులు అప్రమత్తంగా వుంటూ ఎల్ పి జి సిలిండర్స్,

# గ్లోబల్ ఈవెంట్స్ వారి సంక్రాంతి, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రవీంద్ర భారతిలో అవార్డ్స్ ప్రదానం









**ఖైరతాబాద్, జనవరి 09( నవభూమి ప్రతినిధి)-** రవీంద్ర భారతిలో జరిగిన అవార్డ్స్ మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి చేతుల మీదుగా ప్రదానం చేశారు దైవజ్ఞ శర్మ పాల్గొన్నారుకలకర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా ప్రతి పార్టిసిపెంట్‌కు ప్రశంసా పత్రం: రవీంద్రభారతి మెయిన్ హాల్ అందజేశారు.గ్లోబల్ ఈవెంట్స్ వారి సంక్రాంతి గణతంత్ర దినోత్సవ వేడుకల ను పురస్కరించుకొని అవార్డ్స్ ప్రదానం చేశారు .విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.సభలో పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. అవార్డు గ్రహీత లు కె అంశిత, కుమార్, కే కుమార్ స్వామి, జి శ్రేష్ఠ రెడ్డి, హెచ్ శైలెంధర్.రెడ్డి, డా.నాగుల సత్యం గౌడ్, పి మోక్షిత, లిఖిత, పి సాయి వివేక్త, పి సాయి విషేస్త, బీ అక్షర, బి అగ్రార్థ్య,,జెస్ట్ మన్య రావు తదితరులకు అవార్డ్స్ ప్రదానం చేశారు.

# జాతీయ స్థాయికి త్రివేణి విద్యార్థి ఎంపిక

**ఖమ్మం,నవభూమి జనవరి 9:** జనవరి 7 నుండి జనవరి 9 వరకు మూడు రోజుల పాటు జడ్చర్ల పోలేపల్లి సెజ్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి మిల్లెట్స్ ఆవశ్యకత అనే అంశం మీద సెమినార్ లో 9వ తరగతికి చెందిన హరిచందన రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ బహుమతిని జడ్చర్ల ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి శ్రీ జగదీష్, జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, త్రివేణి స్కూల్ సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ అంశానికి షరీఫ్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు

# ఓల్డ్ ఆల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనంకు ఏర్పాట్లు పూర్తి

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , జనవరి 9 :** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనమునకు ఓల్డ్ ఆల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు నిర్వహించారు . శుక్రవారం తెల్లవారుజాము నుండి భక్తుల కోసం స్వామివారి దర్శనానికి ఏర్పాటు చేయడం జరిగింది . ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి ముందే స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతోంది . ఈ సందర్భంగా నెలరోజుల పాటు ఓల్డ్ ఆల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.









# రోడ్డు నిర్మించాలని హైడ్రాఅధికారులకు వినతి పత్రం అందజేసిన ఆంజనేయులు

## పాత హైదరాబాద్ రోడ్డును పునరుద్ధరించాలి రోడ్డుకు అడ్డంగా నిర్మించిన అక్రమనిర్మాణాలను తొలగించాలి

**కుత్బుల్లాపూర్ - జనవరి 9:(నవభూమి ప్రతినిధి)** గత నాలుగు సంవత్సరాలుగా శంబిపూర్ నుంచి మల్లంపేట బాచుపల్లి సర్కిల్ వరకు వచ్చే ప్రస్తాత రోడ్డు చిన్నది కావడం వల్ల, విపరీతమైన ట్రాఫిక్ రద్దీ పెరిగి గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్న దృష్ట్యా హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ లో చూపించిన విధంగా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ ఆంటీల మీదుగా కత్వ చెరువు ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్లో కలదు సర్వేనెంబర్ 83,54,56,41,170/4,170. అదేవిధంగా మల్లంపేట, బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం170,170/1,39,40,38,37,36,54,5 ఓల్డ్ హైదరాబాద్ బాట రోడ్డు కలదు, కానీ ప్రస్తుతం బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా ప్రణీత అంటీల వారు గోడ కట్టి రోడ్డు నిర్మించడానికి ఇబ్బందిగా ఉన్నది. అదేవిధంగా మల్లంపేట వైపు కొంత నిర్మాణాలు ప్లాట్లు వెంచర్ వేయడం జరిగింది. ప్రస్తుతము దుండిగల్ మండలం ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు జరగడం వల్ల ఉద్యోగులంతా వ్యాపార ప్రజలురోజు మాదాపూర్ కూకట్పల్లి, నిజాంపేట్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి మల్లంపేట రోడ్డు 40 ఫీట్ లోది చిన్నది కావడం వల్ల, రద్దీన్ తట్టుకోలేకపోతున్నాం. కావున హడా మాస్టర్ ప్లాన్ ప్రకారం బాచుపల్లి రెడ్డీస్ ల్యాబ్ స్టేట్ హైవే రోడ్ నుంచి మల్లంపేట కత్వా చెరువు మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు మధ్యలో వచ్చిన నిర్మాణాలను తక్షణమే తొలగించి, రోడ్డు ఏర్పాటుచేయవలసిందిగా, అదేవిధంగా మల్లంపేట బాచుపల్లి విలేజ్ రెవెన్యూ మ్యాప్ ప్రకారం ఓల్డ్ హైదరాబాద్ రోడ్ పునరుద్ధరించాలన్నారు. హెచ్ఎండి మాస్టర్ ఫ్యాన్లు పేర్కొన్న విధంగా బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి మల్లంపేట కత్వచెరువు మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డుని పునరుద్ధరించడానికి ఆక్రమణ నిర్మాణాలకు తొలగించి రోడ్డును ఏర్పాటు చేయాలి,మల్లంపేట బాచుపల్లి రెవెన్యూ విలేజ్ మ్యాప్ ప్రకారం ఆక్రమణలు తొలగించి రోడ్డును తక్షణమే ఏర్పాటు చేయాలని,శంబిపూర్ నుండి బాచుపల్లి వరకు ప్రస్తుతం మల్లంపేట మీదుగా 40 ఫీట్ల రోడ్డు సరిపోదం లేదు కావున తక్షణమే హెచ్ఎండిఏ మాస్టర్ 100 ఫీట్ల రోడ్డు విలేజ్ మ్యాప్ల ప్రకారం పాత హైదరాబాద్ రోడ్డుని పునరుద్ధరించాలని, వినతి పత్రంలో కోరారు. దీని సంబంధించిన కాపీలను నిజాంపేట కమిషనర్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్,కు అందజేశారు.





# సంక్రాంతి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను బహుకరించిన డిప్యూటీ మేయర్,బాచుపల్లి సీఐ, స్థానిక కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ - జనవరి 9:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ లో ఎస్బీఐ లైఫ్ %డ% 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా 191 ఎన్టీఆర్ నగర్ శివాయలం గ్రౌండ్ ఎదురుగా నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసీబీ డైరెక్టర్ ఆమనగల్లు కడ్తాల్ పీ.ఏ.సీ.ఎస్. చైర్మన్ గంప వెంకటేష్ గుప్త గార్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చక్కటి ముగ్గులు వేసిన మహిళలను అభినందిస్తూ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను అందచేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్బీఐ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, స్పాన్సర్స్ కాళ్ళకూరి కాశీ విశ్వనాథ్ (డివిజనల్ మేనేజర్ ఎస్బీఐ కేపీహెచ్ బీ బ్రాంచ్), కదిరే మధు(సీనియర్ టెర్రిటరీ మేనేజర్), దుగ్గి ప్రదీప్ (ఎస్బీఐ లైఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్) 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభా రాణి, కాలనీ వాసులు రాజేష్, ఉపేందర్, మల్లేష్,నర్సింహా నాయక్,శేఖర్ మోహన్, , శేఖర్, జితేందర్, దత్తు,మహేందర్, జితేందర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.






# వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

❑ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, జనవరి 9, నవభూమి ప్రతినిధి–** పాలమూరు జిల్లాను అన్నపూర్ణగా తీర్చిదిద్దుతాం మూడు సంవత్సరాల్లో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేస్తాం పాలమూరు జిల్లాలో కట్టిన ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ పాలన కాలం నాటివే 2 లక్షల లోపు రుణమాఫీ కచ్చితంగా చేస్తాము.. కానీ వారు సమాచారం ఇవ్వండి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం, 18 గంటల పాటు క్యాబినెట్ మొత్తం పని చేస్తుంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలారా ధైర్యంగా గ్రామాల్లో ప్రచారం చేయండి పది సంవత్సరాలు అధికారం ఇస్తే టీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు కరోనా సమయంలో సిఎల్పీ నేతగా, ఇప్పుడు డిప్యూటీ సీఎం గా వనపర్తికి వచ్చాను ఎప్పుడైనా ప్రజల సంక్షేమం కోసమే తిరుగుతా ప్రపంచ పటంలో తెలంగాణను నిలబెడతాం.. ప్రజల కోసం నిలబడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే రాబోయే మూడు సంవత్సరాల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం, వలసల జిల్లాలో సాగునీరుపారించి అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన వనపర్తి, నాగర్ కర్నూలు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కృష్ణా నదిపై కోయిల్ సాగర్, బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సైతం జీవో ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. కృష్ణా నదిపై ఎలిమినేటి మాధవరెడ్డి, శ్రీశైలం సొరంగం, డిండి వంటి ప్రాజెక్టులు ప్రాధాన్య క్రమంలో పూర్తి చేస్తాం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం హెూదాలో తాను, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ మంత్రి జూపల్లి లు కలిసి కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల ప్రగతి పై సమీక్షించామని తెలిపారు. మీ అందరి కృషి వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడింది ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. క్యాబినెట్ లోని మంత్రులందరూ 18 గంటల పాటు ప్రజల కోసం పనిచేస్తున్నారు.. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్న ఆలోచన పార్టీ శ్రేణులు చేయాలని పిలుపునిచ్చారు.

నీళ్లు, ఉద్యోగాలు, ఆత్మగౌరవం కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం.. మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పగిస్తే 10 సంవత్సరాల పాటు పాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. వారు చేసిన అప్పులు, వడ్డీలకు ఈ సంవత్సరం మేము 66 వేల కోట్లు చెల్లించాము అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాడు సంవత్సరానికి 6,400 కోట్లు అప్పులకు చెల్లించాల్సి వస్తే ఇప్పుడు ఏడాదికి 66 వేల కోట్లు చెల్లిస్తున్నాం అని తెలిపారు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి ఏడాది రైతు భరోసా కింద 7600 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. రెండు లక్షల వరకు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో మూడు నెలల కాలంలోనే 22 వేల కోట్లు జమ చేశామని తెలిపారు.ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే రెండు లక్షల రుణమాఫీని నాలుగు వాయిదాలలో చేశారు వారు చేసిన మాఫీ వడ్డీకే సరిపోలేదు అసలు అలాగే మిగిలి ఉంది.. వారు 10 సంవత్సరాల్లో చేయలేని పనిని ఇందిరమ్మ ప్రభుత్వం మూడు నెలల్లోనే పూర్తి చేసింది అన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ జమకాని వారి సమాచారం ఇస్తే మాఫీ చేయిస్తామని కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో ధైర్యంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ ఎక్కడ జరిగిందంటూ కేటీఆర్, హరీష్ అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. రైతు భరోసా ఐదు ఎకరాలకు ఇవ్వాలని, 10 ఎకరాలకు ఇవ్వాలని అభిప్రాయం వెల్లడించారు. ఈ విషయాన్ని శాసనసభలో చర్చకు పెట్టి. సాగు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. రైతు భరోసాను పదివేల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం 12 వేలకు పెంచిందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా 8400 కోట్లు నగదు జమ చేస్తాం అన్నారు. ఎవరు ఆలోచన చేయని విధంగా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద జనవరి 26 నుంచి 12 వేల నగదు వారి ఖాతాల్లో జమ చేయబోతున్నామని తెలిపారు.

కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అన్న కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో కరెంటు ఉత్పత్తి పరిశ్రమను ఒక్కదానిని పూర్తి చేయలేదు అన్నారు. మేము అధికారంలోకి వచ్చాక రెప్పపాటు కూడా కరెంటు పోకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. కరెంటు కోతలు అంటూ సోషల్ మీడియాలో టిఆర్ఎస్ నేతలు విస్తృత ప్రచారం చేసినప్పటికీ మేము రాష్ట్ర ప్రజలపై నమ్మకంతో ఉన్నాం అని తెలిపారు.

రైతులకు ఉచిత విద్యుత్తు కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12 వేల కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు.

పంట నష్టపరిహారం, రైతు బీమా కింద రైతుల పక్షాన ఇన్సూరెన్స్ ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.

రైతులు బోర్లు, వ్యక్తుల కింద సాగు చేసుకునేందుకు ఇబ్బంది లేకుండా భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తున్నామని తెలిపారు.

కేవలం థర్మల్ విద్యుత్ కాకుండా 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేశాం అన్నారు. మిగులు కరెంటు ను ఇతర రాష్ట్రాలకు పంపేలా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం, 500 కే గ్యాస్ సిలిండర్, మొదటి దశలో నాలుగున్నర లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు లేని వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. టిఆర్ఎస్ నేతలు ప్రజలకు ఇచ్చిన మాట తప్పారు అవినీతి కార్యక్రమాల్లో మునిగి తేలారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు అని అన్నారు. ప్రజల కోసం నిలబడేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే.. రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు స్కేల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ రీజినల్ రింగ్ రోడ్డు మూసి పునర్జీవనం వంటి భారీ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. తొందరగా అధికారం చేయపడదాం, అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను దోచుకుందామనే ఆలోచన తప్ప టిఆర్ఎస్ నేతలకు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు పట్టవు అని అన్నారు. కరోనా సమయంలో సీఎల్పీ నేతగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పర్యటించాను, డిప్యూటీ సీఎం గా వనపర్తి కి వచ్చాను ఎప్పుడు తిరిగినా తాను ప్రజల సంక్షేమం కోసం మాత్రమే పర్యటిస్తానని తెలిపారు.

# మకర సంక్రాంతి సంబరాలు

- విద్యార్థుల ప్రతిభా పాటవాలకు వేదికగా మారిన దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచి లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్
- పతంగుల తయారీ, మట్టికుండల తయారీలో నిమగ్నమైన విద్యార్థులు
- 206 మంది విద్యార్థులు పాల్గొని సృజనాత్మకత ప్రదర్శన
- విద్యార్థులను ప్రశంసించిన స్కూల్ చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

గురువారంనాడు లోటస్ గోల్డ్ స్కూల్, దిల్సుఖ్ నగర్ బ్రాంచ్, ఎంతో ఆనందంతో మకర సంక్రాంతి సంబరాలు జరిపింది. ఫస్టు నుండి 9వ తరగతి విద్యార్థులు తెగ ఉత్సాహంతో గాలి పతంగుల తయారీ మరియు మట్టి కుండల తయారీ వంటి కార్యాక్రమాలలో పాల్గొన్నారు.

206 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. వారి రంగుల ఒడిబిడ్డలతో చేసిన ఆవిష్కరణలు పండుగ ఆత్మను ప్రతిబింబించాయి.

ఈ కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిగత మరియు విద్యా ప్రయాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ఈ క్రాఫ్టింగ్ చర్యలు సృజనాత్మకత, ఓర్పు మరియు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయి.

## కార్యక్రమపు ముఖ్యాంశాలు:

**1. సాంస్కృతిక సంబంధం**

గాలి పటంగుల తయారీ మరియు మట్టి కుండల తయారీ మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ వారసత్వాన్ని గుర్తించుకుని, పండుగల విశిష్టతను అర్థం చేసుకోవచ్చు.

**2. సృజనాత్మకత - ఆవిష్కరణ**

ఈ చర్యలు విద్యార్థుల ఊహాశక్తి మరియు ఆవిష్కరణ సామర్థ్యాన్ని పెంచుతాయి. మట్టి కుండల తయారీలో రూపకల్పన, ఆకారాలు చేయడంబీ గాలి పటంగులలో డిజైన్, రంగుల వినియోగం చేయడం విద్యార్థులను నూతన ఆలోచనలకు ప్రోత్సహిస్తాయి.

**3. మోటార్ నైపుణ్యాలు- దృష్టి**

కుండలు మరియు పటంగులు తయారుచేయడం చిన్నచిన్న విషయాలకు దృష్టి పెట్టడం, చేతులూ-కళ్ళ సమన్వయం వంటి నైపుణ్యాలను పెంచుతుంది.

**4. జట్టుగా పని చేసే నైపుణ్యం**

ఇలాంటి కార్యకలాపాల ద్వారా విద్యార్థులు సహకారం, ఆలోచనల పంచుకోవడం వంటి గుణాలు నేర్చుకున్నారు.

**5. సమస్యల పరిష్కారం సహనశీలత**

కుండకు సరైన ఆకారం ఇవ్వడం, గాలి పటంగులు ఎగరడం వంటి సమస్యలను ఎదుర్కోవడం విద్యార్థులను సమస్యల పరిష్కారంలో దిట్టగా మారుస్తుంది.

**6. ఆనందం - తృప్తి**

తమ చేతులతో రూపొందించిన వస్తువుల పట్ల విద్యార్థులకు సంతృప్తి కలుగుతుంది. ఇది వారి ఆత్మవిశ్వాసం మరియు ప్రేరణను పెంచుతుంది.

ఈ కార్యక్రమానికి చైర్పర్సన్, విద్యారత్న లయన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి హాజరై, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన విద్యార్థులను ప్రశంసిస్తూ, వారు ఎంతో తెలివైన మేధావులని కొనియాడారు.

ఈ వేడుక ద్వారా విద్యార్థులు సంక్రాంతి సంబరాల సాంస్కృతిక ప్రాముఖ్యత తెలుసుకుని, కలిసికట్టుగా పని చేయడం, సహకారం, ఆత్మవిశ్వాసం వంటి విలువలను గడించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థుల కృషి మరియు సృజనాత్మకతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

